


VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 24 | బుధవారం 24 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## మేము లేకుండా యూఎస్ చంద్రుణ్ణి చేరుకోలేదు: జర్మనీ మంత్రి



జూన్ 23 వార్త సాక్ష్యం :

ఏఐ సంస్థ ఆంథ్రోపిక్‌కు చెందిన అత్యాధునిక ఏఐ మోడల్స్ ఇతర దేశాలకు అందకుండా అమెరికా ప్రభుత్వం నిషేధించడం పై ఐరోపాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఏఐ రంగంలో సార్వభౌమత్వం సాధించాలన్న డిమాండ్స్ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జర్మనీ అంతరిక్ష పరిశోధన శాఖ మంత్రి డొరొతీ - మిగతా2లో

## హర్మూజ్ జలసంధిలో రికార్డు స్థాయిలో ఆయిల్ రవాణా: ట్రంప్ ప్రకటన

- హర్మూజ్ జలసంధిలో ఒక్కరోజే 19 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ రవాణా
- ఇరాన్‌తో ఒప్పందం వల్లే ఇది సాధ్యమైందని ప్రకటన
- ఈ పరిణామంతో ప్రపంచవ్యాప్తంగా తగ్గుముఖం పడుతున్న చమురు ధరలు



2

## ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్



జూన్ 23 వార్త సాక్ష్యం :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని ఎల్లుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో ఈ కార్యక్రమం జరగనుంది. - మిగతా2లో

## కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని తుమ్మల, ఉత్తమ్ విన్నపం





జూన్ 23 వార్త సాక్ష్యం :

తెలంగాణలో విమానయాన కనెక్టివిటీని పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని ప్రత్యేకంగా కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్' నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని వారు కేంద్రమంత్రికి అధికారికంగా విజ్ఞప్తి చేశారు. - మిగతా2లో

## ఉద్యోగుల పై వరాల జల్లు.. భారీ పెట్టుబడులకు ఆమోదం... ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు



2

- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు.. రూ.39,355 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- రాష్ట్రంలో 34,610 మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్
- అమరావతి పనుల వేగవంతం.. మౌలిక వసతులకు టెండర్లకు ఆమోదం
- కొందరు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం.. పీఎస్‌యూల్లో రిటైర్మెంట్ వయసు 62కి పెంపు
- మచిలీపట్నం, రామయ్యపట్నం పోర్టుల పరిధుల క్రమబద్ధీకరణ, పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు

## అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతి పై మంత్రి సీతక్క సమీక్ష



జూన్ 23 వార్త సాక్ష్యం :

గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. - మిగతా2లో

## సింగరేణిలో 'గుర్తింపు' గుబులు




2

## పవన్ కు మద్దతుగా క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

- నేరస్థులతో వైసీపీ రాజకీయాలు చేస్తోందని చంద్రబాబు విమర్శ
- జూలై 3న కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడి
- 80కి పైగా అంశాలకు ఏపీ కేబినెట్ ఆమోదం



2

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

## కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని తుమ్మల, ఉత్తమ్ విన్నపం

కొత్తగూడెం వద్ద గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం గతంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై సివిల్ ఏవియేషన్ శాఖ ఇప్పటికే ఒక 'ఫీజిబులిటీ సర్వే' నిర్వహించింది. త్వరితగతిన సర్వే చేయించినందుకు రామ్మోహన్ నాయుడికి ఈ సందర్భంగా తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఆ టెక్నికల్ సర్వేలో మొదట అనుకున్న స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనువుగా లేదని తేలడంతో.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మరో ప్రత్యామ్నాయ స్థలాన్ని ప్రతిపాదించినట్లు తుమ్మల చెప్పారు. కొత్తగా ప్రతిపాదించిన స్థలంలో త్వరగా టెక్నికల్ అండ్ సేఫ్టీ ఫీజిబులిటీ సర్వే నిర్వహించాలని, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ త్వరగా పట్టాలెక్కేలా కేంద్రం చొరవ చూపాలని మంత్రులు కోరారు. దీనిపై కేంద్రమంత్రి కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ఎందుకు అవసరమనే దానికి మంత్రులు బలమైన కారణాన్ని కేంద్రానికి వివరించారు. ఇక్కడ ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం, 'దక్షిణ అయోధ్య'గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి దేశ, విదేశాల నుంచి ప్రతిరోజూ భక్తులు వస్తుంటారని గుర్తుచేశారు. ఎయిర్‌పోర్ట్ వస్తే ఇటు భక్తులకు కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇండస్ట్రియల్‌గా కూడా ఈ ఏరియా బాగా డెవలప్ అవుతుందని స్పష్టం చేశారు.

## ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ. 1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది.ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## మేము లేకుండా యూఎస్ చంద్రుణ్ణి చేరుకోలేదు: జర్మనీ మంత్రి

ఈ నేపథ్యంలో జర్మనీ అంతరిక్ష పరిశోధన శాఖ మంత్రి డొరొతీ బార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అంతరిక్ష ప్రయోగాలకు ఐరోపా, జర్మనీ అందించే సాంకేతికతలు కీలకమని గుర్తు చేశారు. 'మేము లేకపోతే నాసా స్పేస్ మిషన్లు సాధ్యం కాదు. ఐరోపా సర్వీస్ మాడ్యుల్ లేకుండా నాసా చంద్రుడిని చేరలేదు' అని ఇటీవల వీవాటెక్ ట్రేడ్ షో సందర్భంగా మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అంతరిక్ష రంగంలో ఆధిపత్యం కోసం మరో కూటమి కూడా ఏర్పాటైందని మంత్రి డొరొతీ పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తర కొరియా, ఇరాన్ దేశాలు అంతరిక్ష రంగంలో ఐరోపాను అధిగమించకూడదని స్పష్టం చేశారు.అమెరికా టెక్నాలజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని ఐరోపా సమాఖ్య భావిస్తోంది. సెమీ కండక్టర్లు మొదలు, క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ వరకూ వివిధ రంగాల్లో స్వదేశీ సంస్థల అభివృద్ధిపై దృష్టిసారించింది. ఇందుకోసం ఒక వ్యూహాన్ని కూడా రూపొందించుకుంది. ఆర్థికంగా, రాజకీయంగా తాము కోల్పోయిన ప్రాభవాన్ని మళ్లీ దక్కించుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఐరోపా, అమెరికా మధ్య విభేదాలు పెరిగితే అధ్యక్షుడు ట్రంప్ క్రిటికల్ సాంకేతికతలపై నిషేధం విధించవచ్చని ఐరోపాలో ఎప్పటినుంచో భయాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా ఆంథ్రోపిక్ ఏఐ మోడల్స్ పై యూఎస్ నిషేధంతో ఐరోపా అప్రమత్తమైంది.

## హర్మూజ్ జలసంధిలో రికార్డు స్థాయిలో ఆయిల్ రవాణా: ట్రంప్ ప్రకటన

అమెరికా, ఇరాన్‌ల మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందం ఆశించిన సత్ఫలితాలనిస్తోందని, హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా తిరిగి భారీగా పుంజుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. సోమవారం ఒక్కరోజే ఈ జలసంధి గుండా 1.9 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరిగిందని, ఇది ఒక సంచలనాత్మక రికార్డు అని ఆయన ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "నిన్న హర్మూజ్ జలసంధి నుంచి 19 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అయింది. ఇది ఒక సరికొత్త రికార్డు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రపంచం ఇప్పుడు మరింత సురక్షితమైన ప్రదేశంగా మారింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ సానుకూల పరిణామంతో అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరలు తగ్గాయి. నిరసనలు, తప్పుడు ప్రచారాల ద్వారా అమెరికా విజయాన్ని తక్కువ చేసే ప్రయత్నాలు జరిగినప్పటికీ, భవిష్యత్తులో అత్యున్నత స్థాయి అణు తనిఖీలకు ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యకలాపాలపై పారదర్శకతకు ఇది భరోసా ఇస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఇరాన్ ఈ నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, తదుపరి చర్చలకు తావుండదని హెచ్చరించారు. ఇరాన్ చేసిన కొన్ని ప్రతిపాదనల ప్రాతిపదికన, ఎలాంటి దిగ్బంధనం లేకుండా హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు తాను అంగీకరించినట్లు ట్రంప్ వివరించారు. ఒకవేళ తిరిగి దిగ్బంధనాన్ని విధిస్తే నౌకల రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోతాయని, అయితే ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అటువంటి అవసరం రాకపోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా అమెరికా విడుదల చేసే నిధులను ఇరాన్ కేవలం ఆహారం, వైద్య సామగ్రి వంటి అత్యవసరాల కోసమే వినియోగించగలదని, వాటిని కూడా కేవలం అమెరికా నుంచే కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ సముద్ర వాణిజ్యంలో దాదాపు 20 శాతం చమురు రవాణా సౌదీ అరేబియా, యూఏఈ, ఇరాక్ వంటి దేశాల నుంచి హర్మూజ్ జలసంధి ద్వారానే సాగుతుంది. గత కొంతకాలంగా ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలు, దిగ్బంధనాల కారణంగా ఈ మార్గంలో చమురు సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగాయి. అయితే, తాజా ఒప్పందంలో భాగంగా అణు తనిఖీలకు ఇరాన్ సమ్మతించడంతో ప్రాంతీయ ఉద్రిక్తతలు సద్దుమణిగాయి.

# అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతి పై మంత్రి సీతక్క సమీక్ష

అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెంపుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, గ్రామ స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# సింగరేణిలో 'గుర్తింపు' గుబులు

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల గుబు లు మొదలైంది. ప్రతి ఎన్నికల సందర్భంలో కార్మిక సంఘాల పదవీకాలం అంశం వివాదాస్పదంగానే మారుతోంది. సింగరేణిలో ఎన్నికలు నిర్వహించే లేబ ర్ కమిషనర్ అధికారులు ఎన్నికల కాల పరిమితి రెండు సంవత్సరాలుగా ప్రకటించి ఎన్నికలు నిర్వహించారు. కానీ మరోసారి ఎన్నికలు జరిగేసరికి నాలుగు సంవత్సరాలు, ఆరు సంవత్సరాల వరకు గెలిచిన సంఘం గుర్తింపు సంఘంగానే ఉంటుంది. ఎన్నిక లు జరిగిన రెండేళ్ల తరువాతసింగరేణిలో ప్రతిపక్ష కార్మిక సంఘాలు ఎన్నికలు నిర్వహించాలని డిమాం డ్ చేస్తాయి. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైంది.

**రెండేళ్ల కాలపరిమితితో**

2023 డిసెంబర్‌లో రెండేళ్ల కాలపరిమితితో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా విజయం సాధించింది. దీని ప్రకారం 2025 డిసెంబరులోనే సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరుగాల్సి ఉంది. కానీ 2023 ఎన్ని కల ఫలితాల వెల్లడి తరువాత తొమ్మిది మాసాలకు 2024 సెప్టెంబర్‌లో ఏఐటీయూసీకి అధికారికంగా లేబర్ కమిషనర్ గుర్తింపు సం ఘంగా పత్రం ఇచ్చిం ది. ఏఐటీయూసీ తమను గుర్తింపు సంఘం గా గుర్తించింది సెప్టెంబరు 2024 అయినందున ఈ యేడాది సెప్టెంబరు వరకు గుర్తింపు సంఘంగా ఉండాలనేది వాదన. దీంతో పాటు గతంలో టీబీజీకేఎస్ రెండుసార్లు విజయం సాధించి ఒకసారి నాలుగేళ్లు, మరో సారి ఆరేళ్లు గుర్తింపు సంఘంగా కొనసాగిందని, తాము 2028 సెప్టెంబరు వరకు గుర్తింపు సంఘంగా కొనసాగుతామని ఏఐటీయూసీ పేర్కొంటోంది. 2023 డిసెంబర్ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఆరు ఏరియాల్లో ప్రాతినిధ్య సంఘంగా గెలిచింది. ఐదు ఏరియాల్లో ఏఐటీయూసీ ప్రాతినిధ్య సంఘంగా నిలుబడడంతో పాటు సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ ఎక్కువ ఓట్లు సాధించింది. ఆరు ఏరియాల్లో తాము విజయం సాధించాము కనుక తమకే గుర్తింపు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ లేబర్ కమిషన్‌తో పాటు అటు సింగరేణి యాజ మాన్యంపై ఒత్తిడి తెచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఐఎన్‌టీయూసీ వాదనను యాజమాన్యం కాదన లేని పరిస్థితి ఏర్పడింది. ఈ వివాదంలో గుర్తింపు పత్రం ఏఐటీయూసీకి దక్కడానికి తొమ్మిది మాసాల ఆలస్యం జరిగింది. ఈయేడు సెప్టెంబరుతో ముగియనుండడంతో సింగరేణిలో ఎన్నికలు జరుగుతాయనే చర్చ మొదలైంది. సింగరేణి పై రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది. ప్రతి రాజకీయ పార్టీకి సింగరేణిలో అనుబంధ కార్మిక సంఘం ఉండడంతో గుర్తింపు సంఘం ఎన్నికలకు ప్రాధాన్యం సంతరించుకున్నది. సరాసరిగా 11 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పరోక్షంగా ఉత్తర తెలంగాణలోని సుమారు 25 నుంచి 30 అసెంబ్లీ సెగ్మెంట్లను ప్రభావితం చేసే కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజల మనోభావాలను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ద్వారా వెల్లడవుతాయి. ఈ నేపథ్యంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మక మయ్యాయి. 40వేల కార్మికులు గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ఉండడంతో ఈ ఎన్ని కలను మినీ అసెంబ్లీ ఎన్నికలుగా రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. అయితే సింగరేణిలో షెడ్యూల్ ప్రకారం మరో మూడు నాలుగు మాసాల్లో ఎన్నికలు నిర్వహిస్తారా, వాయిదా వేస్తూ సాగదీస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. సింగరేణి ఎన్నికల విషయంలో ఎన్నికల నిర్వహణకు లేబర్ కమిషనర్ ముందుకు వచ్చినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఎన్ని కల నిర్వహణకు సంసిద్ధతను ప్రకటించాల్సి ఉంటుంది. ఈ ఎన్నికల నిర్వహణలో ప్రభు త్వ విభాగాల సిబ్బంది పాల్గొనాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల నిర్వహణపై సానుకూలత వ్యక్తం చేయాల్సి అవసరం ఉంది. ఇప్పుడు సింగరేణిలో నెలకొన్న పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యం సాను కూలంగా స్పందించే పరిస్థితి లేదు. బొగ్గు మాయం అంశం, సోలార్ టెండర్లలో ఆరోప ణలు, నైనీ, ఓబీ బొగ్గు బ్లాకుల టెండర్ల కుంభకోణం అంశాలపై సింగరేణిలో రాజకీయ వేడి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో షెడ్యూ ల్ ప్రకారం సింగరేణిలో ఎన్నికల్లో జరుగుతాయో లేదోనని కార్మికులు చర్చించుకుం టున్నారు. అయితే ఇప్పటికే పలు కార్మిక సంఘాలు షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వ హించాలని డిమాండ్ చేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ప్రాంతమంతా కాంగ్రెస్ శాసనసభ్యులు ఉండడం కారణంగా ఐఎన్‌టీయూసీ సైతం ఎన్ని కలు జరిగితే బాగుండుననే సంకేతాలు ఇస్తున్నది. గత ఎన్నికల్లో ఆరు డివిజన్లలో గెలిచి ఏఐటీయూసీకి గట్టి పోటీ ఇచ్చిన ఐఎన్‌టీ యూసీ ఎన్నికలు వస్తే తమదే విజయమని భావిస్తున్నది. ప్రభుత్వ వ్యతిరేకత, కుంభకో ణాల ఆరోపణల నేపథ్యంలో తమకు ప్రయో జనం జరుగుతుందనే ఆలోచనలో ఇటు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ దూకుడును ప్రదర్శిస్తు న్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పనిచేసిన సీపీఐ, కాంగ్రెస్ సింగరేణి ఎన్నికల్లో మాత్రం అనుబంధ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలను పోటీలో దింపాయి.

## ఉద్యోగులపై వరాల జల్లు.. భారీ పెట్టుబడులకు ఆమోదం... ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడం, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, పర్యాటక రంగం అభివృద్ధి వంటి అంశాలపై క్యాబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశానంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

**భారీగా పారిశ్రామిక పెట్టుబడులు**

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే లక్ష్యంతో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ సిఫారసు చేసిన పలు ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. మొత్తం రూ. 39,355 కోట్ల పెట్టుబడులతో, 34,610 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ఇందులో భాగంగా ఏర్పాటు చేయనున్న కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు:**

ప్రీమియర్ ఎనర్జీస్ (తిరుపతి): రూ. 3,936 కోట్ల పెట్టుబడితో సిలికాన్ వేఫర్, మాడ్యూల్ తయారీ యూనిట్. 540 మందికి ఉపాధి. కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ (అనకాపల్లి): రూ. 2,788 కోట్ల పెట్టుబడితో 1000 మెగావాట్ల డేటా సెంటర్. ప్రొటేరియల్ ఇండియా (అనకాపల్లి): రూ. 2,250 కోట్ల పెట్టుబడితో నియోడిమియం ఐరన్ బోరాన్ మాగ్నెట్ తయారీ పరిశ్రమ. 530 మందికి ఉపాధి. ఇండియా (కాకినాడ): రూ. 1,900 కోట్ల పెట్టుబడితో వాడిన వంట నూనెల నుంచి విమాన ఇంధనం తయారు చేసే యూనిట్. 2,500 మందికి ఉపాధి. ఎన్ఎస్ మాగ్నటెక్ (తిరుపతి): రూ. 1,250 కోట్ల పెట్టుబడితో రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ తయారీ. 400 మందికి ఉపాధి. ఏపీ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (ప్రకాశం): రూ. 1,230 కోట్లతో స్టీల్ బెనిఫికేషన్ ప్లాంట్. వీటితో పాటు రేర్ ఎర్త్ మెటల్స్ వెలికితీత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికంగా ఎండ్-టు-ఎండ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**అమరావతికి జవసత్వాలు**

ఐదేళ్లుగా నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ కోసం గతంలో టాబ్ ట్రీడ్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 35,000 టన్నుల సామర్థ్యంతో కొత్త వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం.ల్యాండ్ పూలింగ్ రైతులకు కేటాయించిన ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన టెండర్లకు ఆమోదం.రైతుల ప్లాట్ల సరిహద్దుల వివాదాలను పరిష్కరించేందుకు అవసరమైన రెక్టిఫికేషన్ డీడ్‌లపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి మినహాయింపు.పనుల పర్యవేక్షణ కోసం ఏపీసీఆర్‌డీఏలో 95 తాత్కాలిక పోస్టుల (డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు) మంజూరు. ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణానికి రూ. 130.38 కోట్లకు టెండర్ ఆమోదం.

**ఉద్యోగులకు శుభవార్త**

ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లపై క్యాబినెట్ సానుకూలంగా స్పందించింది. 2004కు ముందు నోటిఫికేషన్ పొంది, ఆ తర్వాత నియామకం అయిన 2003 డీఎస్సీ టీచర్లు, 10/99 గ్రూప్-1 ఉద్యోగులు సహా మొత్తం 10,715 మంది సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది. షెడ్యూల్ 9, 10 పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 62 ఏళ్లు పూర్తికాని రిటైర్డ్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

## పవన్ కు మద్దతుగా క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని ఏవైనా వివాదాలు సృష్టిస్తే వాటిని సమష్టిగా, బలంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తన కేబినెట్ సహచరులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన, ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. వైసీపీ నేరస్థులతో కలిసి రాజకీయాలు చేస్తోందని, కర్నూలు ఘటనను ఉదాహరణగా చూపుతూ కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోందని చంద్రబాబు ఆరోపించారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్‌ను వివాదాల్లోకి లాగేందుకు ప్రయత్నిస్తే మంత్రులంతా ఐక్యంగా, గట్టిగా బదులివ్వాలని సూచించారు. ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. మంత్రులు కేవలం తమ శాఖలకే పరిమితం కాకుండా, డీఎస్సీ వంటి ఇతర కీలక అంశాలపై కూడా పూర్తి అవగాహన పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు. ఇదే సమయంలో, కర్నూలు జిల్లాలోని జొన్నగిరి గ్రామంలో స్వర్ణ ప్రాజెక్టులు ఉన్నందున ఆ గ్రామాన్ని 'స్వర్ణ గ్రామం'గా ప్రకటించాలని ప్రతిపాదించారు. జూలై 3న కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. అంతకుముందు జరిగిన కేబినెట్ సమావేశంలో పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగాలకు సంబంధించి 80కి పైగా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ మృతి కేసులో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, దీనిని వైసీపీ రాజకీయం చేస్తోందని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ విచారణపై మృతుడి కుటుంబ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారని కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.

వార్త సాక్ష్యం
బుధవారం 24 జూన్, 2026

# వక్ఫ్ ఆస్తులను రక్షించడంలో మంత్రి ఫరూక్ విఫలమయ్యారు: వైసీపీ మైనారిటీ నేతల ధ్వజం

- వక్ఫ్ బోర్డు స్థలాలను ప్రభుత్వ సంస్థలకు కేటాయించడం దారుణం: వైసీపీ.
- ఈద్గాకు చెందిన 10 సెంట్ల స్థలాన్ని కోర్టు కాంప్లెక్స్‌కు ఎలా ఇస్తారు?: ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా
- చాబోలు వద్ద 19 ఎకరాల వక్ఫ్ స్థలాన్ని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు ఇవ్వడాన్ని తప్పుపట్టిన వైసీపీ.
- వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం ముస్లింలంతా ఏకం కావాలని పిలుపు.

నంద్యాల జూన్ 23 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లాలో వక్ఫ్ బోర్డు స్థలాలను ప్రభుత్వ సంస్థలకు కేటాయింపు వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ముస్లిం మైనారిటీల పవిత్ర వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ సంస్థలకు కేటాయించడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వ చర్యలను దారుణంగా అభివర్ణించింది. అల్లా పేరిట ఉన్న స్థలాలను కోర్టు కాంప్లెక్స్, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు ఎలా కేటాయిస్తారంటూ వైసీపీ మైనారిటీ నేతలు నిప్పులు చెరిగారు. నంద్యాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వక్ఫ్ బోర్డు స్థలాలను ఇతర ప్రభుత్వ సంస్థలకు బదలాయించడంపై వైసీపీ మైనారిటీ విభాగం తిరుగుబాటు జెండా ఎగరేసింది. మంగళవారం నంద్యాల పట్టణంలో వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా అధ్యక్షతన ముస్లిం మైనార్టీ నేతల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, మైనార్టీ నాయకులు జి మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సలముల్లా, గన్నీ కరీం,.ఎం గౌస్, నంద్యాల జిల్లా వైసీపీ జనరల్ సెక్రెటరీ దేవనగర్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇషాక్ బాషా వైసీపీ నేతలు మాట్లాడుతూ... కౌలూరు గ్రామం ఈద్గా కు చెందిన వక్ఫ్ బోర్డు ఆధీనంలో ఉన్న పది సెంట్ల స్థలాన్ని కోర్టు కాంప్లెక్స్ ల నిర్మాణానికి కేటాయించడాన్ని వైసీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న ఎన్.ఎమ్.డి.



ఫరూక్.. వక్ఫ్ ఆస్తులను రక్షించాల్సింది పోయి, ఇలా కోర్టుల నిర్మాణానికి రాసివ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేయడమేనని మండిపడ్డారు.“ఒక్కసారి అల్లాకు ఇచ్చిన స్థలాలను కేవలం ముస్లింల ప్రయోజనాల కోసం, దైవకార్యాల కోసమే ఉపయోగించాలి. వాటిని అమ్మడం, బదలాయించడం నిషిద్ధం. వక్ఫ్ ఆస్తులను కాపాడలేని మంత్రి ఫరూక్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. గత వైసీపీ ప్రభుత్వంలో మేము నూనెపల్లి జామియా మసీదు ఆస్తులను కాపాడాం. కానీ ఈ కూటమి ప్రభుత్వం చాబోలు గ్రామం వద్ద ఉన్న వక్ఫ్ బోర్డుకు చెందిన 19 ఎకరాల 14 సెంట్ల భూమిని పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు, ఆర్మ్ ఫోర్సెస్ కు కేటాయించడం దారుణమని వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం నంద్యాల జిల్లాలోని ముస్లిం మైనార్టీలంతా సంఘటితం కావాలని, ఈ అన్యాయంపై ఎంతవరకైనా వెళ్లి పోరాడతామని వైసీపీ నేతలు హెచ్చరించారు. చట్టపరంగా, సామాజికంగా కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని వారు స్పష్టం చేశారు ఈ సమావేశంలో వైసీపీ మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బైర్లూటి చెంచు గిరిజన ఆశ్రమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ

- ఐటిడిఏ వార్డెన్ శ్రీరాములకు మెమో జారీ
- శ్రీశైలం ఐ టి డి ఎపిఓ పి.వి. ఎస్. నాయుడు
- విద్యార్థులతో ముఖాముఖిగా సమావేశం
- చెంచు గిరిజన విద్యార్థులకు మౌలిక సదుపాయాల పై పర్యవేక్షణ
- ఆత్మకూరు పట్టణంలో నన్నారి తయారీ కేంద్రం పరిశీలన

ఆత్మకూరు జూన్ 23 వార్త సాక్ష్యం

శ్రీశైలం ఐటిడిఏ పి ఓ మంగళవారం ఆత్మకూరు మండల పరిధిలోని బైర్లూటి చెంచుగూడెంలో గిరిజన ఆశ్రమం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా చెంచు గిరిజన విద్యార్థినీలతో మౌలిక సదుపాయాలపై ముఖాముఖిగా చర్చించారు అనంతరం 9, 10 వ తరగతి విద్యార్థులతో విద్యా లక్ష్యాన్ని చాలా జాగ్రత్తగా నిర్ణయించుకోవాలని మీరు తీసుకునే నిర్ణయాలే రేపటి మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుంది విద్యతోపాటు విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని యోగాను ప్రతినిత్యం అవలంబిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుకోవాలని సూచించారు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న బ్యాగులు బుక్స్ ను పరిశీలించారు అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ అనునిత్యం పిల్లలతో మమేకమై వారికి అర్థమయ్యే రీతిలో విద్య విద్యాబోధన అందించాలని విద్యతోపాటు కెరియర్ గైడెన్స్ వాళ్లకు అందించి గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు బాటలు వేయాలని వివరించారు. చదువు పేరుతో ఉపాధ్యాయులు నమ్మకాన్ని వాళ్ళు కు కలిగించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని భోజన విషయంలో రాజీ పడకూడదని సూచించారు. అలాగే రిజిస్టర్ నందు సంతకం చేసి డ్యూటీకి హాజరు కాని.జి. శ్రీరాములు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు మెమో ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే ఆత్మకూరు పట్టణంలో



ఉన్న నన్నారి కేంద్రాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దీన్ని ప్రారంభించడం జరిగింది పీఎంవీడీవీకే హబ్ ఓబీలతో తయారు చేస్తున్న నన్నారి తయారీని నిశితంగా పరిశీలించారు క్వాలిటీ విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అలాగే మార్కెటింగ్ ఎలా చేయాలని కొన్ని సలహాలు సూచనలు అందించారు అనంతరం వెలుగు డిపార్ట్మెంట్ ఏపీడి నాయక్ తో సిబ్బందితో కలిసి రివ్యూ సమావేశం నిర్వహించారు అందరు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని నిబద్ధత తో విధి నిర్వహణ చేయాలని సూచించారు అనంతరం కరివేన పి4 ఆఫీసును సందర్శించడం జరిగింది శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు పరిధిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ముందుకు వెళ్లాలని ఐటీడీఏ పీవో నాయుడు వెల్లడించారు.

# పౌర సేవల ప్రైవేటీకరణ దుర్మార్గం: సిఐటియు

- జీవో నంబర్ 975 673 లను వెంటనే రద్దు చేయాలి.
- సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షుడు యేసురత్నం

నందికొట్కూరు జూన్ 23 వార్త సాక్ష్యం

నందికొట్కూర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) జనరల్ బాడీ సమావేశం నాగేశ్వరరావు అధ్యక్షతన జై కిసాన్ పార్కులో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి నంద్యాల జిల్లా సిఐటియు అధ్యక్షులు వి యేసు రత్నం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు సిఐటియు నందికొట్కూరు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని హైకోర్టు ఆదేశాల మేరకు శాశ్వత స్వభావం గల విధులు నిర్వహిస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజానీకానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన 975 673 జీవోలను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రవేట్ సంస్థలకు పౌర సేవలు కట్టబెట్టడం దుర్మార్గమని అన్నారు మున్సిపల్ కార్మికులు నిర్వహించే విధులను శ్రమను పరిగణలోకి తీసుకొని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు మున్సిపల్ కార్మికులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి కృషి చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు కేంద్రం ప్రభుత్వం సలహా మేరకు 123 మున్సిపాలిటీలను సంతలో సరుకు లాగా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చర్యలను తిప్పుకొట్టేందుకు కార్మికులందరూ ఐక్యం కావాలని వారన్నారు మున్సిపల్ పట్టణాలు ప్రవేట్ సంస్థల చేతుల్లోకి వెళితే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని మున్సిపాలిటీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇచ్చి పట్టణాభివృద్ధికి తోడ్పడాల్సింది పోయి మున్సిపల్ ఆస్తులను ప్రైవేటు సంస్థలకు దత్తం చేయడాన్ని వారు విమర్శించారు గత ఏప్రిల్ లో హైకోర్టు శాశ్వత స్వభావం గల నిధులు విధులు నిర్వహిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆదేశాలు జారీ చేసిందని కానీ ప్రభుత్వాలు మున్సిపల్ పట్టణాలను పౌర సేవలను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తూ కార్మికుల కడుపులు



కొడుతుందని వారన్నారు మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యూటీ ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగ విరమణ వయస్సు 602 సంవత్సరాలకు పెంపు పిల్లల ఉద్యోగాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు మున్సిపల్ కార్మికులు ఉద్యోగాలు చేస్తూ చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులకు చెప్పులు గ్లౌజులు నూనె సబ్బులు యూనిఫాం ఇవ్వాలి డైలీ కార్మికులకు 21 వేల రూపాయల వేతనం ఇవ్వాలని వారు కోరారు గత 30 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పరమేష్ కాజా బాషా కే నాగన్న రాజు చెన్నయ్య అనీలు ప్రదీప్ శ్రీనివాసులు జయమ్మ లింగేశ్వరి మల్లమ్మ రమణమ్మ అబ్దుల్ బాసిత్ మస్తాన్ శ్రీరాములు శ్యామ్ ప్రతాప్ భాస్కర్ స్వామన్నా రాజు రాజారావు కమల్ జయమ్మ మల్లమ్మ చిన్నమ్మ మున్సిపల్ కార్మికులందరూ ఈ యొక్క సమావేశంలో పాల్గొన్నారు వేసా కార్మిక సంఘం జిల్లా పకీర్ సాహెబ్ రాజు కెవిపిఎస్ నాయకులు హుస్సేన్ అమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం అమ్మవారికి బంగారు హారం సమర్పణ





శ్రీశైలం జూన్ 23 వార్త సాక్ష్యం

నంద్యాల పట్టణానికి చెందిన వి. ప్రమీలమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి బంగారు హారాన్ని మంగళ వారం శ్రీశైలం దేవస్థానని కి సమర్పించారు. ఈ హారం బరువు 30 గ్రాములు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు ఈ బంగారు హారాన్ని అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా సావిత్రిలకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామి అమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## ప్రభుత్వం పాత పెన్షన్ వర్తింపు చేస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం - పి ఆర్ టి యు




ఆత్మకూరు జూన్ 23 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ మెమో57 ప్రకారం , వివిధ కారణాల వలన సాంకేతికంగా సీపీస్ అమలు తర్వాత ఉద్యోగ నియామకం పొందిన వారికి, వారికి అర్హత వున్న, పాత పెన్షన్ వర్తింపు చేస్తూ నేడు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసినట్లు పి ఆర్ టి యు నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై రాంపక్కి రెడ్డి లు. పేర్కొన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల, ఆయనకు డీఎస్సీ 2003, మరియు ఇతర ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వల డీఎస్సీ 2003 ద్వారా నియమితమైన దాదాపు 7000 మంది ఉపాధ్యాయులు సీపీస్ నుంచి ఓ పి ఎస్ లోకి రావడం వలన, సామాజిక, ఆర్థిక భరోసా కలుగనుందని పేర్కొన్నారు, ఇది పి ఆర్ టి యు ఫ్రంట్ ఫ్లోర్ లీడర్ మ్మెల్సీ డా: గాదె శ్రీనివాసులు నాయుడు,రాష్ట్ర నాయకత్వం నిరంతర కృషి వల సాధ్యం అయ్యిందని పేర్కొన్నారు సమావేశంలో పి ఆర్ టి యు నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్, కుట్టు శిక్షణల కు యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోండి

- ఎస్.జిలాని బి ఉమెన్ ట్రస్ట్ అధ్యక్షురాలు



ఆత్మకూరు జూన్ 23 వార్త సాక్ష్యం

పట్టణంలో రోజ్ రూరల్ డెవలప్మెంట్ ఉమెన్ ఎంపవర్మెంట్ ట్రస్ట్ అధ్యక్షురాలు ఎస్.జిలాని బి ఆధ్వర్యంలో మంగళవారం రెయిన్బో శిక్షణ కేంద్రంలో ఏర్పాటుచేస్తున్న 45 రోజుల ఉచిత కంప్యూటర్, కుట్టు శిక్షణ కొరకు యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రోజ్ రూరల్ డెవలప్మెంట్ ఉమెన్ ఎంపవర్మెంట్ ట్రస్టు అధ్యక్షురాలు ఎస్.జిలానీ బి మాట్లాడుతూ కుల మతాలకతీతంగా 18 సంవత్సరాల పైబడిన యువతి, యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు, ఏమైనా చదువుకొని ఉంటే మార్క్ లిస్టు జిరాక్స్ కాపీ తో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని, సబ్ రిజిస్టర్ రోడ్డులో ఉన్న రెయిన్బో శిక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాల న్నారు. అర్హులైన అభ్యర్థుల అందరికీ 45 రోజులపాటు మహిళ ఇన్స్ట్రక్టర్ల తో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు కేవలం 500 రూపాయలు చెల్లించి, శిక్షణ పొంది సర్టిఫికెట్స్ పొందవచ్చు. మా కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల న్నారు. మరిన్ని వివరాలకు ఉమెన్ ట్రస్ట్ అధ్యక్షురాలు-9030379008 నెంబర్ కు ఫోన్ ద్వారా పూర్తి సమాచారం తెలుసుకోగలరని మీడియా ద్వారా వివరించారు.

VARTHA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
బుధవారం 24 జూన్, 2026

## భూముల సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

జూన్ 23 వార్త సాక్ష్యం :

భూముల రీ సర్వే, సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ లక్ష్మణచందా మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న భూముల రీ సర్వే, సర్వే తీరును పరిశీలించారు. ముందుగా ముని పెల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన రీ సర్వే తీరును కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... సర్వేకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలకు రెవెన్యూ మ్యాపులు లేకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, రీ సర్వే ద్వారా గ్రామాల రెవెన్యూ మ్యాపులు సిద్ధం చేయాలన్నారు. అధునాతన కొలతల



యంత్రాల సామాగ్రిని ఉపయోగించి సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.సర్వే చేయడం వల్ల రైతులకు సంబంధించిన భూముల సమస్యలు తొలగిపోతాయని అన్నారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సర్వే వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు.అనంతరం చామన్ పల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే తీరును పరిశీలించి అధికారులకు



పలు కీలక సూచనలు చేశారు. సర్వే ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్,డిఆర్ఓ రాథోడ్ రమేష్,ఆర్డీవో దేవీదాస్,తహసిల్దార్ సరిత,డిప్యూటీ ఇన్స్ పెక్టర్ విటల్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల పేదల సొంతింటి కల సాకారం





-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..
-ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి..
-వెలుగుమట్ల లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం.. వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు..
-నిర్దిష్ట గడువులోగా పనులు జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలి..
-వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్..

జూన్ 23 వార్త సాక్ష్యం :

ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా పునాదుల నిర్మాణం, గోడల నిర్మాణం, పైకప్పు పనులు, తుదిదశ పనుల పురోగతిని పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా సహకరించాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వం ప్రత్యేక చొరవతో వేగంగా కొనసాగు ఉన్నాయని తెలిపారు. వెలుగుమట్ల కాలనీకి ప్రధాన రహదారి, వాటర్ సౌకర్యం, విద్యుత్ స్తంభాలు పూర్తిస్థాయిలో లైట్లు ఏర్పాటు చేశామన్నారు. ఆదేవిధంగా ఇండ్లకు విద్యుత్ కనెక్షన్ తో పాటు మీటర్లు అమరుస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు స్థిరమైన గృహ వసతి కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. ఇంటి నిర్మాణం వివిధ దశలను పూర్తిచేసిన వెంటనే ప్రభుత్వ ఆర్థిక సహాయం విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతోందన్నారు. పునాదుల నిర్మాణం పూర్తయిన తర్వాత, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశ పూర్తయిన తర్వాత, తుదిదశ పనులు పూర్తయిన తర్వాత మొత్తం రూ.5 లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పునాది దశ పనులు ప్రారంభించలేని కుటుంబాలకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. స్వయం సహాయక సంఘాల సహకారంతో లబ్ధిదారులు నిర్మాణ పనులు నిలిచిపోకుండా కొనసాగించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల విషయంలో రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్, మున్సిపల్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సహాయం, పరిపాలనా అనుమతులు సకాలంలో అందించడంతో పాటు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసచారి, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా ఒలింపిక్ డే రన్





జూన్ 23 వార్త సాక్ష్యం :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా పాల్వంచలో ఘనంగా ఒలింపిక్ డే రన్ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ నుండి అల్లూరి సెంటర్ వరకు వెళ్లి తిరిగి అంబేద్కర్ సెంటర్ వద్ద ముగిసిన ఈ రన్‌లో క్రీడాకారులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, తెలంగాణ స్పెషల్ పోలీస్ ఫోర్స్ ( టిజిఎస్ పిఎస్) సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. బోరున కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయకుండా సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొని ఒలింపిక్ క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాల్వంచ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి ఒలింపిక్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రతి క్రీడాకారుడి జీవితంలో ఒలింపిక్ పతకం సాధించడం అత్యున్నత లక్ష్యం. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అంకితభావంతో శ్రమించాలి. ఒలింపిక్ డే రన్ వంటి కార్యక్రమాలు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపి, గ్రామ గ్రామాన క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయి. భవిష్యత్తులో మన జిల్లాకు చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి కీర్తి తేవాలని ఆకాంక్షిస్తున్నాను" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఒలింపిక్ క్రీడా జ్యోతిని టీజీఎస్పీఎఫ్ డీఎస్పీ చంద్రశేఖరరావు వెలిగించి రన్‌కు శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ, "ప్రపంచ క్రీడల్లో ఒలింపిక్స్‌కు అత్యున్నత స్థానం ఉంది. భారతదేశం మరిన్ని ఒలింపిక్ పతకాలు సాధించాలంటే ప్రతి గ్రామంలో క్రీడా స్ఫూర్తి పెరగాలి. నేటి యువత కష్టపడి సాధన చేస్తే రేపటి ఒలింపియన్లుగా ఎదగగలరు అన్నారు. పాల్వంచ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, "వర్షం కురుస్తున్నప్పటికీ క్రీడా స్ఫూర్తితో పెద్ద సంఖ్యలో యువత పాల్గొనడం అభినందనీయం. క్రీడలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. యువత క్రీడల్లో రాణించి పోలీస్, ఆర్మీ వంటి సేవా రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను" అన్నారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్ అధ్యక్షత వహించారు. తక్కువ సమయంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించి స్పాన్సర్‌షిప్ అందించిన కేటీపీఎస్ ( టిజె ఎల్ ఎస్ ఎస్ ) ఏడీఈ తోకల రామదాసును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాసపల్లి రాజేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రటరీ నాగేందర్, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, కోకో అసోసియేషన్ కార్యదర్శి ప్రదీప్ కుమార్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంతరావు, జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రవీణ్, అథ్లెటిక్స్ కోచ్ ఎర్రయ్య, పవన్, డిగ్రీ కళాశాల పీడీ శ్వేత, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పీడీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం-2026 ప్రత్యేక క్రీడా పోటీలు



జూన్ 23 వార్త సాక్ష్యం :

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం–2026 (నషా ముక్త్ భారత్ సప్తాహ్)లో భాగంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మంగళవారం ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించారు.యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, వ్యసనాల బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలనే ముఖ్య లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మిల్కా మాట్లాడుతూ...యువతులకు 400 మీటర్ల రన్నింగ్,అలాగే యువకులకు 400, 800 మీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించగా యువత ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.క్రీడలు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా,యువతను పెడదోవ పట్టకుండా కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కాగా,ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 25న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ క్రీడా పోటీల కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల అధికారి దయానంద్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ క్రీడల అధికారి పార్థసారథి,కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి కుమార్,యువతీ యువకులు,ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో,విద్యార్థులు ఫీజులు ఫుల్ టీచర్‌ల విద్యార్హతనిల్

జూన్ 23 వార్త సాక్ష్యం :

సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల కొన్ని ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి విద్యార్హత లేకుండానే టీచర్లను తక్కువ జీతాలకు నియమించడం జరుగుతోంది ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఇంటర్ పాస్ డిగ్రీ ఫెయిల్ అయిన వ్యక్తులతో విద్యార్థులకు బోధించడం జరుగుతోంది హయ్యర్ స్టడీస్ అనగా సిక్స్ నుంచి టెన్త్ క్లాస్ విద్యార్థుల పరిస్థితి కూడా అలానే కొనసాగిస్తున్నారు దీనిని స్థానిక ఎంఈఓ కూడా పర్యవేక్షించకపోవడం కోసమెరుపు అంతేకాకుండా సీబీఎస్సీ పాఠశాలలో కూడా టీచర్ ల పరిస్థితి అదే విధంగా ఉంది సి బి ఎస్ సి బోధించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ లో మాట్లాడడం కూడా సరిగ్గా రాకపోవడం కొసమెరుపు ప్రైవేట్ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నా కూడా వసూలు చేయడం జరుగుతుంది కానీ ఉపాధ్యాయులు ఇలాంటి బాధ్యత లేకుండా నియమించడం గా మారుతుంది కొన్ని ప్రవేట్ పాఠశాలలో అయ్యర్ ఎడ్యుకేషన్ చెప్పే టీచర్లు ఒకటి లేదా మూడు సబ్జెక్టులు బోధిస్తున్నారు ఇలా బోధించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది ఒక ఇంగ్లీషు చెప్పి టీచరు సోషల్ చెప్పడం అదేవిధంగా బయోలోజీ చెప్పడం కూడా ఎంతవరకు సమంజసం ఒక విద్యార్థి ఒక టీచర్ చెప్పే సబ్జెక్టు పైన కాన్సన్ట్రేట్ చేస్తాడు కానీ అదే టీచరు పదేపదే క్లాస్ రూములకు వచ్చి పలుమార్లు పరువు విధాలుగా సబ్జెక్టులు బోధించడం వల్ల విద్యార్థి వ్యక్తిగత ఏకాగ్రత చేయలేక పోతాడు.

## గజ్వేల్ ఐఓసి గ్రౌండ్‌లో ఒలింపిక్ రన్ కార్యక్రమం





జూన్ 23 వార్త సాక్ష్యం :

గాజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గల గజ్వేల్ ఐఓసి గ్రౌండ్‌లో నిర్వహించిన ఒలింపిక్ రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యాదవ రెడ్డి,గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జివంటేరు ప్రతాప్ రెడ్డి,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రన్నింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను శాలువాలతో సన్మానించి,ప్రోటీన్ కిట్లి ను అందజేశారు. అనంతరం పిల్లలతో కలిసి అల్పాహారం చేసి వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్టీ ముఖ్య నాయకులు, క్రీడాకారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.క్రీడల పట్ల యువత ఆసక్తి పెంపొందించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
బుధవారం 24 జూన్, 2026

# ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

-ఆర్టీసీ రెవెన్యూ పెంచే విధంగా ప్రజలు సహకరించాలి
-ధర్మపురి నియోజకవర్గంలో కొత్తగా 11రూట్లలో ఆర్టీసీ సర్వీసులు
-ధర్మపురి నుంచి నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన మంత్రి అడ్లూరి.

జూన్ 23 వార్త సాక్ష్యం :

తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు. ధర్మపురికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ధర్మపురి నుంచి నిర్మల్, కరీంనగర్ కు రెండు కొత్త బస్సు సర్వీసులను మంత్రి మంగళవారం ధర్మపురి బస్టాండ్ లో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ధర్మపురి శ్రీలక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయానికి నిత్యం వేల మంది భక్తులు వస్తుంటారని అన్నారు. భక్తుల సౌకర్యం కోసం నిర్మల్ నుంచి ధర్మపురి వరకు ఎక్స్ ప్రెస్ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఉదయం 7గంటలకు నిర్మల్ నుంచి దస్తురాబాద్, కడెం,



ఖానాపూర్ మీదుగా ధర్మపురి వస్తుందని మంత్రి వివరించారు. రోజుకు రెండు ట్రిపుల చొప్పున నిర్మల్ – – ధర్మపురి మధ్య బస్సు నడుస్తుందని మంత్రి అడ్లూరి తెలిపారు. ధర్మపురి నుంచి జగిత్యాల మీదుగా ప్రయాణం కష్టంగా ఉన్న నేపధ్యంలో రాయపట్నం, వెల్గటూర్, ధర్మారం, చొప్పదండి మీదుగా కొత్త బస్సు సర్వీస్ ను ప్రారంభించినట్లు వివరించారు. కొత్త సర్వీస్ ఉదయం 7గంటలకు జగిత్యాల నుంచి బయలుదేరి ధర్మపురి, రాయపట్నం, వెల్గటూర్, ధర్మారం మీదుగా కరీంనగర్ చేరకుంటుందని తెలిపారు. కొత్త సర్వీస్ విద్యార్థులకు, ఉద్యోగులకు ఉపయోగంగా ఉంటుందని మంత్రి తెలిపారు. అదే విధంగా కరీంనగర్ నుంచి రాత్రి 9గంటలకు ధర్మపురికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ మంత్రి పొన్న ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ చోరవతో ధర్మపురి నియోజకవర్గంలో కొత్తగా 11 రూట్లలో నూతన బస్సు సర్వీసులు నడిపించడానికి అనుమతి తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని విద్యార్థుల సౌకర్యం కోరకు నూతన బస్సు సర్వీసులు నడిపించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్టీసీకి ఆదాయం వచ్చే విధంగా సహకరించాలని మంత్రి కోరారు. జిల్లా గంధ్రాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ ఆర్టీసీ సేవలు అందిస్తుందన్నారు. ధర్మపురికి వచ్చే భక్తుల కోసం నూతనంగా నడిపిస్తున్న సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, నాయకులు వేముల రాజుతో పాటు ధర్మపురి మున్సిపాల్ కౌన్సిలర్లు, జగిత్యాల డిపో మేనేజర్ రమేష్, నిర్మల్ డిపో మేనేజర్ పండరి, ఆర్టీసీ జగిత్యాల సీఐ శ్రీనివాస్, ఎఫ్ ఎం నిర్మల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి నివేదిక కార్యక్రమ విజయాలను కేస్ స్టడీలుగా నమోదు చేయాలి






-జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి
-ప్రతి శాఖ విజయాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వివరాలతో సమగ్ర నివేదికలు రూపొందించాలి..
-రోడ్డు ప్రమాదాల తగ్గుదలపై గత ఏడాదితో పోల్చి విశ్లేషణ చేయాలి..
-గురుకులాల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకుండా చర్యలు తీసుకోవాలి..
-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలి..
-ప్రతి శాఖ విజయగాథలు, ఉత్తమ ఫొటోలతో ఐదు రోజుల్లో ప్రత్యేక బుక్‌లెట్ సిద్ధం చేయాలి
-99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ప్రత్యేక అధికారి

జూన్ 23 వార్త సాక్ష్యం :

99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో సాధించిన విజయాలను కేస్ స్టడీల రూపంలో నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి, గనుల శాఖ ప్రత్యేక కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్షించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి, జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం విజయగాథలను గుర్తించి నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి శాఖ తమ విజయాలు, సాధించిన ఫలితాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలను సంక్షిప్తంగా పొందుపరుస్తూ నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి శాఖ నివేదికలో స్పష్టమైన వివరాలు ఉండాలని, ఇతర జిల్లాల్లో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులను ప్రత్యేకంగా పేర్కోవాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వాటి ప్రస్తుత స్థితి, పరిష్కార వివరాలను కూడా నివేదికల్లో పొందుపరచాలని సూచించారు. పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్ దరఖాస్తుల వివరాలతో ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్‌ల సవరణ చర్యల వల్లమరణాల సంఖ్యలో వచ్చిన తగ్గుదలను గత ఏడాది గణాంకాలతో పోల్చి చూపించాలని, ప్రమాదాల తగ్గుదల స్పష్టంగా ప్రతిబింబించేలా నివేదికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలోని గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకూడదని, నిరుపేదలు, అనాథలు,ఒంటరి తల్లిదండ్రుల పిల్లలకు ప్రాధాన్యతనిస్తూ ఖాళీ సీట్లను భర్తీ చేయాలని సూచించారు. మంచి విద్య పిల్లలకు జీవితాంతం ఉపయోగపడే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టీజీఎంఐడీసీ, మన ఇసుక వాహనం ద్వారా ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, ఖమ్మంజిల్లాలో ఇసుక సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రతి నియోజక వర్గంలో నాణ్యమైన ఇసుక బజార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక కేటాయింపులు కూడా టీజీఎంఐడీసీ ద్వారా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశానికి అన్ని శాఖలు తమ అవసరమైన ఇసుక ప్రతిపాదనలు పంపాలని సూచించారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై రూపొందించే బుక్‌లెట్‌లో ప్రతి శాఖ విజయ గాథలు, ఉత్తమ కేస్ స్టడీలు, థీమ్ వారీగా ఎంపిక చేసిన ఉత్తమ ఫొటోలను పొందుపరచాలని సూచించారు. బుక్‌లెట్ పరిమాణం కంటే నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో బుక్‌లెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమంలో ప్రారంభమైన పనులకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను కూడా బుక్‌లెట్‌లో చేర్చాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యాచరణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు ఇప్పటివరకు అద్భుతంగా పనిచేశారని అభినందించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించిన పరిశుభ్రత, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమంలో 11,326 ఫైళ్లను పరిష్కరించామని తెలిపారు. జిల్లాలోని 571 గ్రామాలు, 177 పట్టణ వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మాతృ మరణాల రేటును సున్నాకు తీసుకురావాలనే లక్ష్యంతో తల్లి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. “ప్రతి ప్రసవం సురక్షితం” కార్యక్రమం ద్వారా హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ తో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలు, రోడ్డు భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. బాలల భద్రత వారోత్సవాలు నిర్వహించి అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 53 మంది అనాథ పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఆరోగ్యశ్రీ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా 610 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వ్యవసాయ వారోత్సవాలు నిర్వహించి రైతు భరోసా, నానో యూరియా వినియోగం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, పంట అవశేషాల దహనం నివారణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నేల ఆరోగ్య నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే విద్యా వారోత్సవాలు, యువజన, క్రీడా వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలను కాపాడడమే ప్రభుత్వ ధ్యేయం



జూన్ 23 వార్త సాక్ష్యం :

రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నవీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. రైతులకు అందిస్తున్న వివిధ పంటలకు సంబంధించిన వంగడాలను, ఎరువులు, క్రిమిసంహారక మందుల నాణ్యతను పరిశీలించారు. నకిలీ, నాసిరకం విత్తనాల పంపిణీ జరగకుండా, ఎక్కడ కూడా రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. రైతులకు సమర్ధవంతంగా సేవలు అందించేందుకు వీలుగా రైతు వేదికలలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు మేళా కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు సరిపడా యూరియా, ఇతర ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని రైతులకు భరోసా కల్పించారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ సజావుగా జరుగుతోందని, ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని అన్నారు. తెలంగాణాలో సమర్ధవంతంగా అమలు అవుతున్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పద్ధతిని దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని సూచించారు. రైతులు ఎలాంటి అపోహలకు గురి కాకూడదని అన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నానో యూరియా వినియోగంపై కూడా రైతులు దృషిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వ్యవసాయ అధికారి నవీన్ తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు



జూన్ 23 వార్త సాక్ష్యం :

విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నవీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం అనువైన పరిస్థితులను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పబ్లిక్ స్కూల్ కోసం అందుబాటులో ఉన్న స్థలం, ఇతర వసతులను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలతో 4 ఎకరాల విస్తీర్ణంలో ఒకే చోట ఒకటవ తరగతి నుండి 12 తరగతి వరకు నాణ్యమైన విద్యా బోధన జరిగేలా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలో రూ. 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాగా, అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించదల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు తరగతి గదులతో పాటు, ల్యాబ్ రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకం అయ్యారు. పలు ప్రశ్నలు వేస్తూ, విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు చాక్లెట్లు, బహుమతులు అందించి ప్రోత్సహించారు. వీరి వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

## అందరికీ ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉద్యోగ దంపతులు

-తమ కుమార్తెను ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ స్కూల్‌లో చేర్పించిన వైనం
-ప్రభుత్వ పాఠశాలపై నమ్మకానికి ఇదే నిదర్శనం
-హర్షం వ్యక్తం చేస్తున్న పలువురు విద్యావేత్తలు,బస్తీ వాసులు



జూన్ 23 వార్త సాక్ష్యం :

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తూ అందరికీ ఆదర్శప్రాయమైన నిర్ణయం తీసుకున్నారు ఇల్లందు పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగ దంపతులు.వివరాల్లోకి వెళితే...సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన గంట ప్రదీప్,జ్యోతి ప్రభుత్వ ఉద్యోగ దంపతులు.ఉద్యోగ రీత్యా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని స్టేషన్ బస్తీలో నివాసముంటున్నారు.గంట ప్రదీప్ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల ప్రభుత్వ పాఠశాల ఎస్‌జీటీ గా విధులు నిర్వహిస్తుండగా,భార్య వల్లపుదాసు జ్యోతి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఆదర్శ భావాలు కలిగిన దంపతులు తమ చిన్నారిని తెలంగాణ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచేందుకు తామే ముందుగా తమ కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు."ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మెరుగైన మౌలిక వసతులు,అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ విద్యాసంస్థలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను చేర్పించాలి" అని వారు పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఉద్యోగ దంపతుల ఈ నిర్ణయం ఇతర తల్లిదండ్రులకు స్ఫూర్తిగా నిలుస్తుందని,ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తుందని స్థానికులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, అంగన్‌వాడీ టీచర్ ఉమాదేవి,ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ సౌందర్య,ఆయాలు సుజాత,ప్రియ, బస్తీ వాసులు భాగ్య,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన గ్రామపంచాయతీ కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల బీమా చెక్కు అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా




జూన్ 23 వార్త సాక్ష్యం :

ప్రమాదవశాత్తు మరణించిన తరోడ గ్రామపంచాయతీ కార్మికుడు లక్ష్మణ్ భార్య భూమాబాయికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన రూ.10 లక్షల గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ (బీమా)చెక్కును జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు,కార్మికులు కేవలం రూ.549 చెల్లించి రూ.10 లక్షల గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ బీమా సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపారు.నిరుపేద కుటుంబాలకు బీమా పథకాలు ఆర్థికంగా అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రమాదాల బారిన పడి కుటుంబ యజమానిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోకుండా ఇలాంటి బీమా నిధులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆయన తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు ఈ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, పోస్టల్ బ్యాంకింగ్ సర్వీసెస్ సీనియర్ మేనేజర్ రాజేష్ కుమార్, పంచాయతీ అధికారి (డీఎల్పీవో)ఫణీందర్ రావు, పోస్టల్ శాఖ ఉన్నతాధి కారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి








-ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్
-పాల్వంచ గురుకుల పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు..

జూన్ 23 వార్త సాక్ష్యం :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గల బాలుర గురుకుల పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పి రోహిత్ రాజు పాఠశాల విద్యార్థుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి,అనంతరం వన మహోత్సవంలో భాగంగా పాఠశాల పరిధిలో మొక్కలు నాటారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక లాంటివారు, క్షణకాలపు ఆనందం కోసం మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై, తమ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల ఆశలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాల వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. విద్యార్థులు స్నేహితుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, వైజ్ఞానిక పరిజ్ఞానం పిల్లలకు అవసరమని, సినిమాలలోని మంచిని గ్రహించి చెడుని వదిలేయాలని, చదువుల్లో లేదా వ్యక్తిగత జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనానికై క్రీడలపై ఆసక్తి చూపాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తన కదలికలను గమనిస్తూ ఉండాలని సూచనలు చేశారు. అనంతరం సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని,చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు బారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. విద్యార్థినులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, మహిళల భద్రతపై పలు సూచనలు చేశారు. మహిళలకు, విద్యార్థినులకు రక్షణగా జిల్లాలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, అత్యవసర సమయాల్లో 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచనలు చేశారు. అనంతర రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. సుమారు 300మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్. సతీష్ కుమార్, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, పోలీసు అధికారులు, పాఠశాల మరియు కళాశాల, అధ్యాపకులు,ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం







-ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
-కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అత్యాధునిక వసతులు
-పెద్దకొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన ఆర్జేడీ సోమిరెడ్డి

జూన్ 23 వార్త సాక్ష్యం :

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్) ఏర్పాటు కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఈడబ్ల్యూఐడీసీ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లాస్థాయి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆర్జేడీ యం. సోమిరెడ్డి సందర్శించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపికైన ఈ ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక, ఉన్నత, పాఠశాలల్లో ఇంటర్మీడియట్ కళాశాలలో ఉన్న భౌతిక వసతులు, ప్రస్తుతం ఉన్న తరగతి గదుల పరిస్థితి, విద్యార్థుల సంఖ్య, భవిష్యత్ అవసరాలు, నిర్మాణ విస్తరణ అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఒక్కో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను రూ.15 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు, పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా ప్రభుత్వం ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టింది. ప్రతి నియోజకవర్గంలో ఒక పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో కొల్లాపూర్ నియోజకవర్గంలో పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కల్వకుర్తి నియోజకవర్గంలో వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అలాగే జిల్లాలో కొనసాగుతున్న మోడల్ స్కూల్స్‌ను కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వ్యవస్థలోకి తీసుకురావడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నిరంతర విద్యా విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఇంగ్లీష్ మీడియం బోధన అందించడంతో పాటు డిజిటల్ క్లాస్‌రూమ్స్, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే క్రీడా మైదానాలు, ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదికలు, పోషకాహార భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, ఆధునిక మరుగుదొడ్లు, వైద్య సేవలు వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు , తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా గ్రామీణ విద్యార్థులకు నగర స్థాయి విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అందుబాటులో ఉన్న సుమారు ఆరు ఎకరాల స్థలాన్ని అధికారులు పరిశీలించి, భవిష్యత్‌లో నిర్మించాల్సిన అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, పరిపాలనా భవనాలు, వసతి గృహాలు, భోజనశాలలు, క్రీడా మైదానాల ఏర్పాటుకు సంబంధించిన అవకాశాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించారు. డ్రోన్ సాంకేతికత సహాయంతో పాఠశాల ప్రాంగణాన్ని చిత్రీకరించి, భవిష్యత్ అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఈడబ్ల్యూఐడీసీ రామచంద్రరావు, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, ఎంఈఓ ఉమాదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు అండగా పీఎం స్వనిధి




జూన్ 23 వార్త సాక్ష్యం :

వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకం అండగా నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యూ అంబేద్కర్ స్వనిధి మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు వ్యాపారం నిర్వహించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రుణాలను అందజేస్తుందన్నారు. ఇందులో భాగంగా మొదటిసారి 10 వేలు ఇస్తారని, వాయిదాలు క్రమంగా చెల్లిస్తే అంతకు మించి రుణాలను ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా విధి వ్యాపారులకు అండగా నిలుస్తున్నారన్నారు. మహిళలు రుణాలు పొందడంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, నగరవాసుల్లో మరింత చైతన్య పెరిగింది అన్నారు. అనంతరం మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. డిజిటల్ పే చేసి పలు వస్తువులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, బీజేపీ కార్పొరేటర్లు బట్టు రాఘవేందర్, మఠం పవన్, జ్యోతి మురళి, కల్పే అర్చనా చిరంజీవి, బంటు ప్రీతి ప్రవీణ్, సువర్ణ వేణుగోపాల్, మెప్మా డీఎంసీ మాధురి లత, ఏడీఎంసి నందన్ రెడ్డి, సీవో లు శోభారాణి, అర్చన, ఆయా బ్యాంక్ మేనేజర్లు, పాల్గొన్నారు.

VARTHA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
బుధవారం 24 జూన్, 2026

# బిజినెస్

## అరబిందో చేతికి లాన్నెట్

-డీల్ విలువ రూ.2,365 కోట్లు




హైదరాబాద్ ( బిజినెస్):
అరబిందో ఫార్మా.. మరో అమెరికా కంపెనీని కొనుగోలు చేస్తోంది. అమెరికాలోని పెన్సిల్వేనియా కేంద్రంగా పనిచేసే క్లిష్టమైన జెనరిక్ ఔషధాల తయారీ సంస్థ లాన్నెట్ కంపెనీ ఎల్ఎల్‌సీను 25 కోట్ల డాలర్లకు (సుమారు రూ.2,365 కోట్లు) కొనుగోలు చేస్తున్నట్టు అరబిందో ఫార్మా రెగ్యులేటరీ సంస్థలకు వెల్లడించింది. ఈ కొనుగోలుకు యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టీసీ) కూడా ఇందుకు అమోదం తెలిపింది. అమెరికాలోని తన అనుబంధ సంస్థ అరబిందో ఫార్మా యూఎ?సఏ ఇంక్ ద్వారా ఈ కొనుగోలు చేస్తున్నట్టు అరబిందో ఫార్మా వెల్లడించింది. ఈ నెలాఖరులోగా లాన్నెట్ కొనుగోలు పూర్తి కావచ్చని పేర్కొంది.

## మదుపర్లకు నష్టాలు...సెన్సెక్స్, నిఫ్టీ డౌన్!

ఇంటర్నెట్ డెస్క్:
దేశీ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు నష్టాలతో ముగిశాయి. ఐటీ రంగంతో పాటు లోహాలు, కమోడిటీ షేర్ల అమ్మకాలు కొనసాగడంతో సూచీలు నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 893 పాయింట్ల నష్టంతో 76,200.28 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 278 పాయింట్ల నష్టంతో 23,824 వద్ద క్లోజైంది. బ్యాకింగ్ రంగంలో అమ్మకాలు కనిపించడంతో మదపర్లుకు నష్టాలు మిగిలాయి. ఈ సీజన్‌లో లోటు వర్షపాతం కారణంగా వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడవచ్చన్న అంచనాలు కూడా మదుపర్ల సెంటీమెంట్‌ను దెబ్బతీశాయి. అయితే, ఫార్మా, హెల్త్‌కేర్ రంగంలో కొనుగోళ్లు పెరగడంతో సూచీల పతనానికి కొంత మేర అడ్డుకట్టు పడింది.




రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్ సూచీ 3 శాతం మేర పతనమైంది. నిఫ్టీ ఐటీ కూడా నష్టాలను మూటగట్టుకుంది. నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ హెల్త్‌కేర్ సూచీలు మాత్రం లాభాల్లో ముగిశాయి. ఇక నిఫ్టీ మిడ్ క్యాప్, నిఫ్టీ స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1.10 శాతం, 0.58 శాతం మేర నష్టాలను ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్‌లో పవర్ గ్రిడ్ (0.95 శాతం), మారుతీ షేర్లు (0.07 శాతం) స్వల్ప లాభాలతో ముగిశాయి. ఇన్ఫోసిస్, జేఎస్‌డబ్ల్యూ, టాటా కన్సల్టెన్సీ షేర్లు టాప్ లూజర్లుగా మిగిలాయి.

## ఏఐ కారణంగా లేఆఫ్స్.. ఒరాకిల్ ధ్రువీకరణ

ఇంటర్నెట్ డెస్క్:
అంతర్జాతీయ టెక్ దిగ్గజ సంస్థ ఒరాకిల్ ఇటీవల కాలంలో ఏఐ కేంద్రంగా తన కార్యక్రమాలను పునర్ వ్యవస్థీకరిస్తోంది. ఈ నేపథ్యంలో 2026 ఆర్థిక సంవత్సరంలో 21 వేల మంది ఉద్యోగులను తొలగించాల్సి వచ్చిందని ఒరాకిల్ తన వార్షిక నివేదికలో పేర్కొంది. భవిష్యత్తులో మరిన్ని లేఆఫ్స్‌కు అవకాశం కూడా ఉందని పేర్కొంది. ఏడాది కాలంలో తమ సంస్థలో ఉద్యోగుల సంఖ్య 13 శాతం తగ్గిందని పేర్కొంది. గతేడాది ప్రపంచవ్యాప్తంగా ఒరాకిల్ ఉద్యోగుల సంఖ్య దాదాపు1.62 లక్షలు కాగా ఈ ఏడాది మే 31 నాటికి 1,41,000లకు పడిపోయింది.సోమవారం ఒరాకిల్ తన వార్షిక నివేదికను విడుదల చేసింది. తమ కార్యకలాపాల్లో ఏఐ పాత్ర పెరగడంతో ఉద్యోగుల సంఖ్యలో కోత పడిందని చెప్పింది. మేనేజ్‌మెంట్, ఉత్పత్తుల్లో మార్పులు, పనితీరు సంబంధిత అంశాలు, వ్యూహాత్మక మార్పులు, ఇతర సంస్థల కొనుగోళ్లు వంటివి కూడా లేఆఫ్స్‌కు కారణమని తెలిపింది. వాస్తవానికి ఒరాకిల్‌లో కీలక మార్పులు రానున్నాయని సంస్థ మార్చిలోనే పేర్కొంది. ఏఐ డేటా సెంటర్ల విస్తరణకు నిధుల కొరత ఏర్పడిన నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్య తగ్గించే అవకాశం ఉందని వెల్లడించింది.




ఒకప్పుడు డేటాబేస్ సాఫ్ట్‌వేర్ సంస్థగా ఉన్న ఒరాకిల్ ఏఐ జమానాలో కీలక మార్పులకు లోనవుతోంది. సంస్థ చైర్మన్ లారీ ఎల్లిసన్ సారథ్యంలో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో మేటి కంపెనీగా ఎదిగేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో సంస్థలో మునుపెన్నడూ లేని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఓపెన్ ఏఐ లాంటి సంస్థల ఏఐ వర్క్ లోడ్స్‌కు అవసరమైన స్థాయిలో భారీ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది.
ఈ రంగంలో ఇప్పటికే వేళ్లూనుకున్న అమెజాన్, మైక్రోసాఫ్ట్ సంస్థల ఆధిపత్యానికి ఒరాకిల్ సవాలు విసిరేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కావాల్సిన నిధుల కోసం రుణాలపై ఒరాకిల్ ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 70 బిలియన్ డాలర్ల క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఉండవచ్చని సంస్థ అంచనా వేసింది. డెట్, ఈక్విటీల ద్వారా 40 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణకు సిద్ధమైంది. లేఆఫ్స్ నేపథ్యంలో ఉద్యోగులకు సెవరెన్స్ ప్యాకేజీల కింద సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ 1.84 బిలియన్ డాలర్లను చెల్లించింది.

## భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు అరుదైన గౌరవం

స్పోర్ట్స్ డెస్క్:
టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన గౌరవం దక్కింది. దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డును ఇవాళ (జూన్ 23) అందుకున్నాడు. ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రోహిత్ శర్మ అందుకున్నాడు. ఈ ఏడాది జనవరిలోనే రోహిత్‌తో పాటు భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు కూడా పద్మశ్రీ ప్రకటించారు. ఆమె గత నెలలో అవార్డు అందుకోగా తాజాగా రోహిత్ శర్మ ఈ గౌరవాన్ని స్వీకరించాడు.
గత కొన్నేళ్లుగా భారత జట్టుకు రోహిత్ అందించిన సేవలు, అతని నాయకత్వంలో జట్టు సాధించిన విజయాలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారంతో సత్కరించింది. ఈ కార్యక్రమానికి పలువురు ఇతర రాజకీయ ప్రముఖులు, టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృతరాజ్, నటుడు మమ్ముట్టి, నేపథ్య గాయని అల్కా యాగ్నిక్ కూడా హాజరయ్యారు. రోహిత్ కెప్టెన్సీలో భారత్ జట్టు టీ20 ప్రపంచకప్2024 టైటిల్ గెలుచుకోవడంతో పాటు 2025 ఛాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుంది. అలానే అతడి నాయకత్వంలో భారత జట్టు 2023 ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్‌కు కూడా చేరుకుంది.




పద్మశ్రీ అందుకున్న భారత క్రికెట్ ప్రముఖుల జాబితాలో తాజాగా రోహిత్ కూడా చేరాడు. ఇప్పటికే క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్, కపిల్ దేవ్, ఎంఎస్ ధోని వంటి దిగ్గజాలు ఈ గౌరవాన్ని అందుకున్నారు. హామ్‌స్ట్రింగ్ గాయం నుంచి పూర్తిగా కోలుకున్న ఈ టీమిండియా మాజీ కెప్టెన్ త్వరలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నాడు. శుభ్‌మన్ గాల్ నాయకత్వంలోని భారత జట్టు జూలై 14 నుంచి 19 వరకు జరిగే మూడు వన్డేల సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడనుంది.

## మహిళల క్రికెట్‌లో భారత యువ స్పిన్ సంచలనం శ్రీ చరణి సరికొత్త చరిత్ర

స్పోర్ట్స్ డెస్క్:
మహిళల క్రికెట్‌లో భారత యువ స్పిన్ సంచలనం శ్రీ చరణి సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతోన్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో అద్భుత ప్రదర్శనతో దూసుకుపోతున్న ఆమె.. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. టీ20 ప్రపంచ కప్ 2026లో ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచుల్లోనే 10 వికెట్లు పడగొట్టి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచింది శ్రీచరణి. దక్షిణాఫ్రికాతో జరిగిన ఉత్కంఠభరిత పోరులో భారత్ ఓడినప్పటికీ.. చరణి (3/24) అద్భుత బౌలింగ్‌తో మెరిసింది. ఈ ప్రదర్శనతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రీచరణి(753 పాయింట్లు) ఇంగ్లాండ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ లిన్సే స్మిత్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. ఈ ప్రపంచకప్ 2026 టోర్నీలో శ్రీ చరణి ప్రదర్శన భారత జట్టుకు ప్రధాన బలంగా మారింది. టోర్నీ తొలి మ్యాచ్‌లోనే నెదర్లాండ్స్‌పై 4/19తో చెలరేగిన ఆమె, అంతకుముందు పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా 3/21తో సత్తా చాటింది. ఈ టోర్నీలో తాజా ప్రదర్శనతో ప్రపంచకప్2020లో భారత స్పిన్నర్ పూనమ్




యాదవ్ నెలకొల్పిన అత్యధిక వికెట్ల (10) రికార్డును చరణి సమం చేసింది. గ్రూప్ దశలో ఇంకా రెండు మ్యాచులు ఉండటంతో శ్రీచరణి త్వరలో పూనమ్‌ను దాటేసి సరికొత్త చరిత్ర సృష్టించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు ఐసీసీ విడుదల చేసిన తాజా టీ20 ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఇంగ్లండ్ స్పిన్నర్ చార్లీ డీన్ 733 పాయింట్లతో రెండో స్థానానికి చేరగా, లిన్సే స్మిత్(726) మూడో స్థానానికి పడిపోయింది. మరోవైపు భారత సీనియర్ స్పిన్నర్ దీప్తి శర్మ(708) మూడు స్థానాలు కోల్పోయి.. ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది. ఇంగ్లండ్‌కు చెందిన సోఫీ ఎక్లెస్టోన్(722) నాలుగు స్థానాలు ఎగబాకి నాల్గో ర్యాంకుకు చేరుకుంది. ఆల్‌రౌండర్ల జాబితాలో వెస్టిండీస్ ప్లేయర్ హేలీ మాథ్యూస్ 513 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. చమరి ఆటపట్టు (365) దీప్తిని (364) వెనక్కి నెట్టి ముందంజ వేసింది. భారత్‌పై అజేయ హాఫ్ సెంచరీ (81), రెండు వికెట్లతో మెరిసిన దక్షిణాఫ్రికా వెటరన్ మరిజానే కాప్ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 9వ ర్యాంకుకు చేరుకుంది.

# స్పోర్ట్స్

## భారత జట్టులోకి పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ సూర్యాంశ్ షెడ్గె




స్పోర్ట్స్ డెస్క్:
పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ సూర్యాంశ్ షెడ్గె తొలిసారి భారత క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. మరికొద్ది రోజుల్లో ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో జరిగే టీ20 సిరీస్‌ల కోసం ప్రకటించిన భారత జట్టులో సూర్యాంశ్ చేరాడు. హైదరాబాదీ ప్లేయర్ నితీశ్ కుమార్ రెడ్డి స్థానంలో అతడిని బీసీసీఐ ఎంపిక చేసింది. జూన్ 20న అఫ్గానిస్థాన్ తో జరిగిన మూడో వన్డే తర్వాత నితీశ్ రెడ్డి ఎడమ తొడ కండరాలలో నొప్పితో బాధపడ్డాడు. వైద్య పరీక్షల అనంతరం కొంతకాలం పునరావాసం పొందాలని బీసీసీఐ వైద్య బృందం సిఫార్సు చేసింది. దీంతో అతడు ఈ రెండు టీ20 సిరీస్‌లకు దూరమయ్యాడు. ఇటీవల శ్రీలంకలో ముగిసిన ముక్కోణపు సిరీస్‌లో భారత-ఎ జట్టు తరఫున మంచి ప్రదర్శన చేసిన నేపథ్యంలో సూర్యాంశ్‌కు బీసీసీఐ నుంచి ఈ పిలుపు అందింది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేసిన ఈ యువ ఆటగాడు.. ముక్కోణపు సిరీస్‌లో ఐదు మ్యాచ్‌లలో 147 పరుగులు సాధించడంతో పాటు, 23 ఓవర్లు బౌలింగ్ చేసి బంతితో కూడా రాణించాడు. అలానే సయ్యద్ ముస్తాక్ అలీ 2024-25లో ముంబై తరఫున లోయర్ మిడిల్ ఆర్డర్‌లో 251.92 స్ట్రైక్ రేట్‌తో 131 పరుగులు చేశాడు. అంతేకాక ఆ జట్టు తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. అలానే ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ తరఫున సూర్యాంశ్ ఆడాడు. ఈ సీజన్‌లో ఆడిన 8 మ్యాచ్‌ల్లో 158 పరుగులతో స్ట్రైక్ రేట్ 175.56 గా నమోదైంది. లోయర్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు రాబట్టే ఫినిషర్‌గా పంజాబ్ జట్టు ఇతనికి అవకాశాలు కల్పించింది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ

# పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్





-పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్

-రాష్ట్రపతి భవన్ వేదికగా అట్టహాసంగా పద్మ పురస్కారాల ప్రదానం

-కార్యక్రమానికి హాజరైన మోదీ, అమిత్ షా

మన తెలుగు చలనచిత్ర పరిశ్రమకు జాతీయ స్థాయిలో మరోసారి గర్వించదగ్గ గౌరవం దక్కింది. దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వేదికగా పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవ కార్యక్రమం ఈరోజు అత్యంత వైభవంగా జరిగింది. వివిధ రంగాల్లో దేశానికి విశేష సేవలు అందించిన ప్రముఖులకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అత్యున్నత పౌర పురస్కారాలను అందజేశారు. ఈ విడతలో మొత్తం 47 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేయగా.. అందులో మన టాలీవుడ్ లెజెండ్స్ ఉండటం విశేషం.

నాలుగు దశాబ్దాలుగా వందలాది చిత్రాల్లో వైవిధ్యమైన నటనతో, హాస్యంతో కోట్లాది మంది తెలుగు ప్రేక్షకులను అలరించిన 'నటకిరీటి' రాజేంద్రప్రసాద్.. కళారంగానికి చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించారు.

నటుడిగా, నిర్మాతగా 'జయభేరి' బ్యానర్‌పై అద్భుతమైన చిత్రాలు నిర్మించడమే కాకుండా, 'మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు మురళీమోహన్ కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండస్ట్రీపై తమన్నా సంచలన వ్యాఖ్యలు!

-హీరోయిన్లను గౌరవంగా చూపించడంలో లోటు ఉంది:

-సౌత్ ఇండస్ట్రీలో పురుషాధిక్యత ఎక్కువగా ఉంటుందన్న తమన్నా

-హీరోయిన్లను గ్లామర్ బొమ్మలుగా చూపించడం తనకు నచ్చదని వ్యాఖ్య

-గ్లామర్, నటన ఉన్నవాళ్లే సూపర్ స్టార్లు అవుతారన్న మిల్కీ బ్యూటీ

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతోంది. ఇటీవల 'ఓ రోమియో', 'ఓదెల-2' వంటి చిత్రాలతో అలరించిన తమన్నా... స్పెషల్ సాంగ్స్‌లోనూ మాస్ స్టెప్పులతో ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే క్రేజీ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో నటిస్తోంది.

దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో, బాలాజీ టెలిఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సునీల్ గ్రోవర్, శ్వేతా తివారీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 26న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్నా సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీపై చేసిన కొన్ని బోల్డ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్లను కేవలం గ్లామర్ బొమ్మలుగా చూసే విధానం తనకు అస్సలు నచ్చలేదని తమన్నా చాలా ఓపెన్‌గా చెప్పింది. సౌత్ ఇండస్ట్రీలో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తుంటుందని, హీరోయిన్లను స్క్రీన్‌పై గౌరవప్రదంగా చూపించే విషయంలో అక్కడ కొంత లోటు కనిపిస్తోందంటూ తన మనసులోని అసంతృప్తిని బయటపెట్టింది.



భారతీయ సినిమాల్లో కమర్షియల్ ఎలిమెంట్స్ అయిన పాటలు, డ్యాన్సులకు చాలా ప్రాధాన్యత ఉంటుందని... ఈ విషయాన్ని తాను కెరీర్ ప్రారంభంలోనే గ్రహించానని తమన్నా తెలిపింది. బాలీవుడ్‌లో కేవలం యాక్టింగ్ మాత్రమే చేసే హీరోయిన్లు కొందరైతే, గ్లామర్ పాత్రలకే పరిమితమయ్యే వాళ్లు మరికొందరు ఉంటారని విశ్లేషించింది. కానీ, కేవలం ఒకే యాంగిల్‌కు పరిమితం కాకుండా... అటు గ్లామర్ చూపిస్తూనే, ఇటు నటనకు స్కోప్ ఉన్న పాత్రలు చేయగలిగిన వారే ఇండస్ట్రీలో సూపర్ స్టార్లుగా ఎదుగుతారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సౌత్ ఇండస్ట్రీలో కూడా తానే కాకుండా అనుష్క, నయనతార, సమంత వంటి వారు 10 నుంచి 15 ఏళ్ల పాటు స్టార్ హీరోయిన్లుగా నిలదొక్కుకున్నామంటే.. దానికి కారణం ఈ గ్లామర్, పెర్ఫార్మెన్స్ అనే రెండు విషయాలను పక్కాగా బ్యాలెన్స్ చేయడమేనని తమన్నా చెప్పుకొచ్చింది.

# ఈ నిర్ణయం చారిత్రాత్మకమంటూ

# ప్రశంసించిన నటి దీపికా పదుకొణె

-మహిళా క్రికెటర్ల కోసం ఐసీసీ ప్రసవానంతర మార్గదర్శకాలు

- స్పందించిన దీపికా పదుకొణె

-తల్లితనం, కెరీర్ మధ్య ఎంచుకోవాల్సిన పరిస్థితి రాకూడదన్న ఐసీసీ చైర్మన్ జై షా

-ప్రసవానంతరం ఆరు దశల్లో తిరిగి ఆటకు సిద్ధమయ్యేలా ప్రణాళిక

మహిళా క్రికెటర్ల కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) రూపొందించిన నూతన మార్గదర్శకాలను బాలీవుడ్ నటి దీపికా పదుకొణె ప్రశంసించారు. ప్రసవానంతరం క్రీడాకారిణులు తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు వెసులుబాటు కల్పించేలా రూపొందించిన ఈ నిబంధనలను, మహిళా క్రీడా రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా ఆమె అభివర్ణించారు. ప్రస్తుతం రెండోసారి గర్భవతిగా ఉన్న దీపిక, ఈ మార్గదర్శకాలకు సంబంధించిన వార్తను మంగళవారం తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పంచుకుంటూ ఐసీసీ నిర్ణయానికి మద్దతు తెలిపారు.

ఇంగ్లాండ్‌లో జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌నకు విరామం ప్రకటించిన రోజున ఐసీసీ ఈ 'రిటర్న్ టు ప్లే పోస్ట్ ప్రెగ్నెన్సీ గైడ్‌లైన్స్'ను సోమవారం విడుదల చేసింది. గర్భం దాల్చిన సమయం నుంచి ప్రసవం తర్వాత మహిళా క్రికెటర్లు తిరిగి అత్యున్నత స్థాయి క్రికెట్‌లోకి ప్రవేశించేందుకు అవసరమైన సమగ్ర సహకారాన్ని ఈ మార్గదర్శకాలు అందిస్తాయి. ఇందులో భాగంగా ప్రసవానంతరం కోలుకునే ప్రక్రియ, వైద్య పరీక్షలు, శిక్షణతో పాటు మానసిక మద్దతు వంటి అంశాలను దశలవారీగా పర్యవేక్షించనున్నారు.

ఈ సందర్భంగా ఐసీసీ చైర్మన్ జై షా మాట్లాడుతూ, "తల్లితనం కోసం క్రీడాకారిణులు తమ కెరీర్‌ను త్యాగం చేయాల్సిన పరిస్థితి రాకూడదు. దేశం తరఫున ఆడటం లేదా అమ్మతనం.. ఈ రెండింటిలో ఒకదాన్నే ఎంచుకోవాలన్న అగత్యం ఉండకూడదు" అని పేర్కొన్నారు. ఈ నూతన మార్గదర్శకాల్లో భాగంగా ప్రతి క్రీడాకారిణికి ఒక ప్రత్యేక కేస్



మేనేజర్, శిక్షణలో వెసులుబాటు, మానసిక ఆరోగ్య నిపుణుల తోడ్పాటు మరియు అవసరమైన చోట్ల శిశు సంరక్షణ సౌకర్యాలను కల్పించాలని ఐసీసీ సిఫార్సు చేసింది. త్వరలోనే రెండో బిడ్డకు జన్మనివ్వనున్న దీపిక, ఐసీసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతించారు.

# చిరంజీవికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన సమంత

-మెగాస్టార్ ప్రశంసలకు సమంత ఫిదా..

-కానీ చిరంజీవి ట్వీట్‌లో ఓ ఆసక్తికర లీక్!

-'మా ఇంటి బంగారం' చిత్రాన్ని మెచ్చుకున్న మెగాస్టార్ చిరంజీవి

-సమంత నటన, చీరకట్టులో యాక్షన్ సీన్లను ప్రత్యేకంగా ప్రశంసించిన చిరు

-సమంత-రాజ్ 'కొత్త అధ్యాయం' గురించి చిరు చేసిన వ్యాఖ్యతో కొత్త చర్చ





సమంత ప్రెగ్నెన్సీని చిరంజీవి కన్ఫర్మ్ చేశారంటూ నెట్టింట ప్రచారం సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు కురిపించారు. అయితే, ఈ ప్రశంసలతో పాటు ఆయన చేసిన ఒక కీలక వ్యాఖ్య, సమంత ప్రెగ్నెన్సీపై జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. 'మా ఇంటి బంగారం' సినిమా తనను ఎంతగానో ఆకట్టుకుందని చిరంజీవి 'ఎక్స్' వేదికగా తెలిపారు. "ఉమ్మడి కుటుంబ నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అద్భుతంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి చిత్రాన్ని ఎంతో వినోదాత్మకంగా తెరకెక్కించారు. ముఖ్యంగా చీరకట్టులో సమంత చేసిన యాక్షన్ సన్నివేశాలు చాలా ప్రభావవంతంగా ఉన్నాయి" అంటూ చిత్ర బృందాన్ని అభినందించారు. అయితే, తన ట్వీట్ ముగింపులో "జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత-రాజ్ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు" అని చిరంజీవి పేర్కొనడమే ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. ఈ 'కొత్త అధ్యాయం' అనే పదం సమంత గర్భం దాల్చడాన్ని ఉద్దేశించిందేనని, ఆమె ప్రెగ్నెన్సీ వార్తను మెగాస్టార్ పరోక్షంగా ధ్రువీకరించారని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఇక, మెగాస్టార్ ప్రశంసలకు సమంత ఎంతో భావోద్వేగంతో స్పందించారు. "మెగాస్టార్ చిరంజీవి గారు, మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీలాంటి లెజెండరీ వ్యక్తి నుంచి అభినందనలు అందుకోవడం ఒక కలలా ఉంది. మా సినిమా మీకు నచ్చినందుకు ఎంతో సంతోషిస్తున్నాను" అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఇదిలా ఉంటే.. ఇటీవల కాలంలో చిరంజీవి తన సినిమాలకు సంబంధించిన కొన్ని కీలక విషయాలను మేకర్స్ కంటే ముందే అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన సమంత వ్యక్తిగత విషయాన్ని కూడా అనుకోకుండా లీక్ చేశారని సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. 'మా ఇంటి బంగారం' సినిమా ప్రశంసల సంగతి ఎలా ఉన్నా, చిరంజీవి చేసిన ఈ ఒక్క వ్యాఖ్యతో సమంత ప్రెగ్నెన్సీ వార్త మరోసారి తెరపైకి వచ్చి, అభిమానుల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.